ప్రజాశక్తి

మంగళవారం 5 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

నిత్యవసర ధరలపై... సిపిఎం 'ఆగ్రహ' భేరి

తిరుపతి తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నిరసన

మండల కార్యాలయాల్లో నిరసన హోరు

భారాలు తగ్గించకపోతే గుణపాఠం తప్పదు

'ధరలు పెంచుకుంటూ పోతే పాలకులకు పతనం తప్పదు.. ఎన్నాళ్లని, ఎన్నేళ్లని జనం భరిస్తారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రోజురోజుకూ ఆగ్రహం పెరుగుతోంది.. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెబుతారు.. గ్యాస్, పెట్రోల్, నిత్యావసర సరుకులు, కరెంట్ ఛార్జీల భారం కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి..' అని సిపిఎం శ్రేణులు మండిపడ్డాయి.. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో మండల కార్యాలయాల వద్ద సిపిఎం సమరభేరి నిరసనలు హోరెత్తాయి.

4లో

చిత్తూరులో మున్సిపల్ కార్యాలయం ఎదుట..

భవిష్యత్ శిల్ప కళాకారులదే : భూమన్

ప్రజాశక్తి - తిరుపతి సిటి ముప్పై వేల సంవత్సరాల క్రితమే శిల్పకళ ప్రారంభమయ్యిందని, రాష్ట్ర కళగా ప్రకటింపజేసేలా తనవంతు ప్రయత్నం చేస్తానని, భవిష్యత్ శిల్ప కళాకారులదేనని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. టిటిడి శిల్ప కళాశాలలో మూడు రోజుల సెమినార్ సోమవారం ప్రారంభమయ్యింది. 17 సంవత్సరాల క్రితం ఈ కళాశ్రాల దుస్థితి చూసి సామూహిక మార్పు చేశానన్నారు. తాను ఛైర్మన్‌గా దిగిపోయే ముందు ప్రతి విద్యార్థి ద్వారా అర అడుగు, అడుగు మేర శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమలు తయారు చేయించాలని అనుకున్నానని, ఇన్నాళ్లకు స్వామివారు తనకు మళ్లీ అవకాశం ఇచ్చారన్నారు. రాష్ట్ర కళగా ప్రకటించేలా ముఖ్యమంత్రిని ఒప్పిస్తానని చెప్పారు.



ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అద్దూరి వెంకటేశ్వర్లు

కోట : మండలంలోని జీఎంసి బాలయోగి ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అద్దూరి వెంకటేశ్వర్లు తిరుపతి జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్, ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. 2021-22, 22-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ఎస్సీ గురుకుల విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. పనిచేసిన ప్రతిచోట తనదైన శైలిలో బోధన, పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడంలో విశేషమైన కషి చేశారు. గురుకుల పాఠశాల అభివద్ధిలో తనదైన శైలిలో మార్పులు చేపట్టారు. విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలతో పాటు, క్రమశిక్షణను పెంపొందించడంలో విశేష కషి చేశారు. ఈ మేరకు మంగళవారం టీచర్స్ డే సందర్భంగా ఈ అవార్డును ఆయన స్వీకరించనున్నారు.

ప్రణాళికతో చదివితే విజయం

గూడూరు టౌన్ : ప్రణాళికతో చదివితే విజయం సాధ్యం అని కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌బాబు, నెల్లూరు దొడ్ల కౌసల్యమ్మ కళాశాల అధ్యాపకులు డాక్టర్ తోటకూర రాంబాబు, రావూరు డిగ్రీ కళాశాల అధ్యాపకులు జె.స్వరూప అన్నారు. పట్టణంలోని స్థానిక ఎస్. కె. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ పోటీ పరీక్షల్లో రాణించడం ఎలా? ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం లోని మెళుకువలు గురించి విద్యార్థులకు అవగాహన కోసం కళాశాలలో చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ గోవిందు సురేంద్ర ఆధ్వర్యంలో వర్క్ షాప్ జరిగింది. విద్యార్థులు ప్రతి పరీక్ష స్వరూపాన్ని బాగా అర్థం చేసుకుని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసులు, డాక్టర్ కె.శివప్రసాద్, శైలజ, ఝాన్సీ పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనిఖీ చేసిన పీడీ

ప్రజాశక్తి -తొట్టంబేడు

పథకసంచాలకులు శ్రీనివాస ప్రసాద్ సోమవారం మండలంలోని చిట్టత్తూరు పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీలో జరుగుతున్న ఊట గుంట పూడిక తీత పనులను తనిఖీ చేసి కూలీలతో మాట్లాడుతూ గిట్టుబాటు కూలి వస్తుందా లేదని అడిగి తెలుసుకున్నారు. కూలీలు శాతం పెంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి క్లస్టర్ ప్రేమ్ కుమార్, ఏపీవో సుజాత పాల్గొన్నారు.

స్పందనకు 82 ఫిర్యాదులు

తిరుపతి సిటీ : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లా పోలీస్ కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్ రావు, కులశేఖర్, విమల కుమారి పాల్గొన్నారు..

ఉత్తమ ఉపాధ్యాయుడుగా సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి -తొట్టంబేడు

తొట్టంబేడు మండలం కల్లిపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కె.సుబ్రహ్మణ్యం జిల్లా స్థాయి ఉత్తమ ఉఫాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని తిరుపతి నగరంలోని మహతి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించనున్న వేడుకల్లో ఈయనకు అవార్డు ప్రదానం చేయనున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన సుబ్రహ్మణ్యంను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు. కాగా తొట్టంబేడు మండల స్థాయిలో గీతావాణి (కొత్తకండ్రిగ). బీఎన్ మునిరాజా (కొణతనేరి), బి.గోపి (రామచంద్రాపురం) ను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరికి తొట్టంబేడు మండల వనరుల కేంద్రం వద్ద అవార్డులు ప్రదానం చేయనున్నారు.

చంద్రగిరిలో బోగస్ ఓట్ల నమోదు జాతర : పులివర్తి నాని

ప్రజాశక్తి - రామచంద్రాపురం

చంద్రగిరి నియోజకవర్గంలో వైసిపి నాయకులు బోగస్ ఓట్లు నమోదు జాతర చేస్తున్నారనిటిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. సోమవారం మండలంలో దొంగ ఓట్లు నమోదు. అర్హులైన ఓటు తొలగింపులను అరికట్టాలని రామచంద్రాపురం సహాయ ఎన్నికల అధికారి జి చిన్న వెంకటేశ్వర్లకు ఆధారాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. అతని కుటుంబ సభ్యులు సుమారు 15 వేల దొంగ ఓట్ల నమోదుకు దరఖాస్తులు చేయించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో ఉన్న అర్హులైన ఓటర్లను తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. అతని కుటుంబ సభ్యులు దొంగ ఓట్లు నమోదు చేయించలేదని కాణిపాకం వచ్చే ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. తాము చెప్పినట్లు వినకపోతే సెలవు పెట్టి వెళ్లాలని బిఎల్‌ఓను బెదిరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి ఎన్ చిన్న బాబు. జనార్ధన్ చౌదరి. ఉమాపతి నాయుడు. గిరిధర్ రెడ్డి. పాల్గొన్నారు.

స్విమ్స్ విద్యార్థులకు దిశ యాప్‌పై అవగాహన

తిరుపతి సిటీ : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో సోమవారం దిశ యాప్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన షీ టీమ్ ఏ.ఎస్.ఐ.గిరిజ మాట్లాడుతూ దిశ యాప్ గురించి ఇప్పుడు అన్ని విధాల విద్యార్థినిలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫేసుబుక్ ,ఇన్స్టాగ్రాం , వాట్సప్ స్టేటస్ లలో మహిళల పోటోలు పెట్టడం వలన చాలా ఇబ్బందులు తలెత్తుతాయని, దీనిని చాలా వరకు నియంత్రించుకోవాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థిని దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల ఆపద సమయంలో ఉపయోగపడుతుందని తెలిపారు.కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి ప్రిన్సిపల్ డాక్టర్ కె. మాధవి పాల్గొన్నారు. పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని శ్రమించాలి

గూడూరు టౌన్ : విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుండి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించే వరకు నిరంతరం కష్టపడాలని, విద్యార్థులకు క్రమశిక్షణ కమ్యూనికేషన్ స్కిల్స్ తప్పనిసరిగా ఉండాలని ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ మూర్తి వెల్లడించారు.పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫస్ట్ ఇయర్ నూతన విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్యనారాయణ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థినిలు సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ మాట్లాడుతూ దేశానికి మంచి పౌరులను మంచి ఆలోచనలతో తీర్చిదిద్దేందుకు నారాయణ విద్యాసంస్థలు స్థాపించడం జరిగిందని, ప్రతి ఒక్కరితో మంచి నడవడిక టైం సెన్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే వారు తప్పక విజయం సాధిస్తారని తెలిపారు .ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ విశ్వక్సేన రెడ్డి, శైలజ పాల్గొన్నారు.

ఓం నారాయణ ట్రేడర్స్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓం నారాయణ ట్రేడర్స్ ను తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. స్థానిక ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ ప్రధాన ద్వారం పక్కన సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓం నారాయణ ట్రేడర్స్ అధినేత ఏ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రముఖ రైస్ కంపెనీ లలిత బ్రాండ్ డిస్ట్రిబ్యూటర్ని తాము ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన బియ్యం సరసమైన ధరలకు ఇక్కడ లభ్యం అవుతాయని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, స్థానిక కార్పొరేటర్ తిరుత్తని శైలజ, వేణుగోపాల్, రైస్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్ కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వృత్తే దైవంగా వెంకమరాజు

పుత్తూరు టౌన్ : ఉపాధ్యాయ వృత్తినే దైవంగా ఎంచుకుని వృత్తితో పాటు, సేవా మార్గాలను అందిస్తున్నారు దొమ్మరాజు వెంకమరాజు. వడమాలపేట మండలం ఎస్వీపురం గ్రామానికి చెందిన ఆయన 1998లో కుప్పం మండలం గరిగచీనేపల్లిలో ఉపాధ్యాయులుగా తన వృత్తిని ప్రారంభించారు. గ్రామస్తుల సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాలగా తీర్చిదిద్దారు. 2000లో నగరి మండలం మేలపట్టు ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చారు. తన తల్లిదండ్రులు దొమ్మరాజు పెద్దిరాజు, జమ్మల జ్ఞాపకార్థం అంగన్‌వాడీ కేంద్రానికి ఎనిమిది సెంట్ల భూమిని విరాళంగా అందించారు.పాఠశాలలో వినూత్నంగా బడితోటను సాగు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందించారు. 2009లో మాంగాడు ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చి అందమైన బడి, తోట, క్రీడామైదానం, పైకా భవనం, వంటగది, ప్రహరీగోడ నిర్మించి ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దారు. దళితవాడ గ్రామానికి చెందిన విద్యార్థి భూపాల్ బోన్‌మేరో వ్యాధితో బాధపడుతుంటే వైద్య ఖర్చులకు 20 లక్షల రూపాయలను విరాళాలుగా సేకరించి వేలూరు సిఎంసి ఆస్పత్రిలో చికిత్స చేయించి సంపూర్ణ ఆరోగ్యవంతునిగా చేయడంలో కృషి చేశారు. 2017లో వడమాలపేట మండలం గంధపు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చిన ఆయన దాతల సహకారంతో స్వచ్ఛ విద్యాలయంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించడానికి కృషి చేశారు. 2023లో ఉద్యోగోన్నతిపై విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు. ఉదయం సాయంత్రం విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి హోంవర్కు చేస్తున్న తీరును పరిశీలించి సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఆయన 2012లోనూ, 2015లోనూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును కైవసం చేసుకున్నారు

వెంకటగిరిలో ఫుడ్ కమిషనర్ తనిఖీలు

వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి డక్కిలి, వెంకటగిరి ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, బియ్యం గోదాములను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ కార్పొరేషన్ సంబంధించి వస్తున్న వినతులు ఆధారంగా తనిఖీలు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే వెంకటగిరి నియోజకవర్గంలో డక్కిలి, వెంకటగిరి మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈఓ వెంకటేశ్వరరావు, సి ఎస్ డి టి సంధ్యారాణి, ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం పాల్గొన్నారు. **శ్రీకాళహస్తిలో...** రాష్ట్ర ఫుడ్ కమిటీ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి సోమవారం స్థానిక కసా గార్డెన్ బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకులంలో విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. భోజన నాణ్యత ఎలా ఉందంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి అన్నీ బాగున్నాయంటూ సంతప్తి వ్యక్తం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- పెళ్లకూరు

పెళ్లకూరు మండల పరిధిలోని పునబాక పంచాయతీ సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన 4 పింఛన్లు సోమవారం ఎంపీపీ పొలంరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల జె సి ఎస్ కన్వీనర్ రఘునాయుడు, పూనబాక సచివాలయం కన్వీనర్ అట్లా కష్ణయ్య పాల్గొన్నారు.

పీఎంఈజీపి ద్వారా రుణాలు

ఏర్పేడు : ప్రధానమంత్రి పీఎం ఈజిపి ద్వారా లోన్ పొందవచ్చునని వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు. పథకానికి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులని 2 లక్షల నుంచి 25 లక్షల వరకు అర్హత కలిగిన వారికి లోను పొందవచ్చని తెలిపారు.ఈ పథకం కింద ఆవులు , గొర్రెలు, పేపర్ ప్లేట్స్ తయారు చేసే మిషనరీస్ ఇలా అనేక రకాల ఉపాధి కొరకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ లోను కు కావలసినవి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ ఉన్నవారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ లోన్ కొరకు సంప్రదించవలసిన వారు నచ్చునేరి సర్పంచ్ ముని రామయ్య. వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాస్ యాదవ్ ఫోన్ నెంబర్ 9704403757కు ఫోన్ చేయాలని సూచించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

కెవిబిపురం : అంగన్‌వాడీలకు తెలంగాణాలో కన్నా వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా నేటికీ ఆచరణలో లేదని యూనియన్ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ కోనేటి ఆదిమూలానికి వినతిపత్రం అందజేశారు. రాజేశ్వరి మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్లకు పెంచిందని, మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా మార్పు చేయడంతో పాటు రిటైర్మెంట్ బినిఫిట్స్ పెంచారన్నారు. ఏపీలోనూ రిటైర్మెంట్ వయస్సు పెంచి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

వినాయకసాగర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి : కమిషనర్

తిరుపతి టౌన్ : ఈ నెల 7న వినాయకసాగర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. వినాయకసాగర్ వద్ద జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. వినాయకసాగర్లో సుందరీకరణలో భాగంగా జంతువుల బొమ్మలు సింహం, ఏనుగు, ఎలుగు బంటు, జింక, గుర్రం, అడవి దున్న ప్రతిమలను పరిశీలించారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చిదిద్దుతున్న వినాయక సాగర్ మొదట్లో సందర్శకులను ఆకర్షించే విధంగా స్వాగత ఆర్చ్ వుండాలని మునిసిపల్ డిఈ విజయకుమార్ రెడ్డికి, కాంట్రాక్టర్ రాజశేఖర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

దళితుల భూములకు పట్టాలివ్వాలి : రైతుసంఘం

తిరుపతి టౌన్ : బిఎన్ కండ్రిగ మండలం కుక్కంబాకం గ్రామానికి చెందిన దళితుల భూమి సర్వే నంబర్ 81లో 84 ఎకరాలు ఉందని, ఈ భూమిని నమ్ముకని 50 కుటుంబాల దళితులు జీవిస్తున్నారని, చెట్టు పుట్ట కొట్టి సాగు చేసుకుంటున్నారని ఎపి రైతుసంఘం జిల్లాకార్యదర్శి హేమలత అన్నారు. దళితులు సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలివ్వాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ భూమిని కొంతమంది కబ్జాచేయాలని చూస్తూ కోర్టుకెళ్లి ఆర్డర్లు తెచ్చుకుంటున్నారని, దళితులకు న్యాయంచేయాలని విన్నవించారు. పేదలకు పట్టాలివ్వడం కష్టమని, అయితే ఆక్రమణల నుంచి కాపాడతామని జేసీ హామీ ఇచ్చారు. దళితుల భూములు దళితులకు అప్పగించకపోతే పెద్దఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర పంచి రమణయ్య, ఢిల్లీబాబు, టి.సుబ్రమణ్యం, కె. పద్మమ్మ ,కే .మధు, కే. జగన్, కే .మురళి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

నూతన పింఛన్లు పంపిణీ

శ్రీకాళహస్తి రూరల్ : మండల కేంద్రంలోని స్థానిక ఎం.పీ.డీ.వో కార్యాలయం ఆవరణలో ఎం.పీ.డీ.వో పటాన్ రఫీ ఖాన్ అధ్యక్షతన సోమవారం నూతన పింఛన్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎవరైనా చనిపోతే గాని కొత్త పింఛను వచ్చే దాఖలాలు లేవని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేయడం గొప్ప విషయమని తెలిపారు. అలాగే మండలంలో మొత్తం 8790 పెన్షన్లు ఉండగా ఇప్పుడు కొత్తగా 178 పెన్షన్లు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంకా 300 పెన్షన్లు అక్టోబర్ నెలలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగువవీధి సర్పంచ్ బ్రి హేమభూషణ్ రెడ్డి, జడ్పిటిసి వెంకటసుబ్బారెడ్డి, ఎం.పీ.టీ.సీ గోవింద్ రెడ్డి, గోపి గౌడ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేలా చర్యలు

శ్రీకాళహస్తి రూరల్ : మండలంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో సోమవారం ఎంపిడిఓ పటాన్ రఫీఖాన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సర్పంచి బ్రి హేమభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరామలో ఓరియెంటేషన్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ కోర్స్ లో చేరబోవు విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరియంటేషన్ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య విశిష్టతను, సమాజంలో ఇంజనీరింగ్ నిపుణత గురించి విద్యార్థులకు వివరించారు. ఇంజనీరింగ్ విద్యలో వస్తున్న నూతన టెక్నాలజీలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి శ్రీరామ కళాశాలలో కల్పిస్తున్న వసతి సౌకర్యాలను వివరించారు. కళాశాల డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎవరైతే ఉన్నత ఆలోచనలతో జీవితంలో మంచి స్థాయికి వెళ్లాలని ఆలోచించేవారికి శ్రీరామ కళాశాల ఒక బెస్ట్ ఛాయిస్ గా ఎంపిక చేసుకోవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. త్రివిక్రమ్ పాల్గొన్నారు.

దనాశి ఉషారాణికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు

భాకరాపేట వాసి, రచయిత్రి దనాశి ఉషారాణి ఉత్తమ ఉపాద్యాయ అవార్డు అందుకొన్నారు. షైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.టి. కటాక్షం, సర్పంచ్ భూపాల్, జనార్ధన్ రెడ్డి, నారాయణ స్వామి చేతులు మీదుగా సాయిరాం హై స్కూల్ భాకరాపేట నందు జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమె ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. షైన్ సంస్థ నాలుగు జిల్లాలలో ఉత్తమ ఉపాద్యాయులు గా ఇరవై మందిని ఎంపిక చేసి అవార్డ్లు ఇచ్చి శాలువా తో సత్కరించింది.

ఒటిఎస్ సర్వే వేగవంతం చేయండి : జేసీ

తిరుపతి టౌన్ : ఓటిఎస్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించి సర్వే, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్ తో ఓటిఎస్ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారులకు శాశ్వత ఇంటి రిజిస్ట్రేషన్ చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. కావున జిల్లాలో ఓ టిఎస్ సర్వే పూర్తిచేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించి వేగవంతం చేయాలన్నారు. వన్ టైం సెటిల్మెంట్ లో రిజిస్ట్రేషన్ పూర్తయిన వారికి ఇంటి పై వారికి సంపూర్ణ హక్కు కలిగి ఉండడం ద్వారా సులభంగా క్రమ విక్రయాలు జరుపుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి మోహిత్‌రెడ్డి భూమిపూజ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)/ చిన్నగొట్టిగల్లు

మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ వెంకటేశ్వరా కాలనీ సమీపంలో ఎన్నో ఏళ్లుగా అపరిస్కృత సమస్యగా మారిన గంగమ్మ ఆలయ నిర్మాణానికి ఎట్టకేలకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. సప్తగిరి కాలనీ పంచాయతీకి చెందిన 50 అంకణాల స్థలంలో ఆలయాన్ని నిర్మించనున్నారు. అంతకుముందు తాత్కాలిక స్థలంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాయతీ ఇన్ చార్జి వసంతు అశోక్ కుమార్ రెడ్డి, రణధీరపురం పంచాయతీ ఇన్ చార్జి పీఎం. లక్ష్మీనారాయణ, రణధరపురం సర్పంచి పి.లీలావతి, ఉపసర్పంచి మల్లెమొగ్గల ఉమాపతి పాల్గొన్నారు.

శ్రీ సీతా రామాలయ కుంబాభిషేకంలో...

స్థానిక నల్లప్పరెడ్డిగారిపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాలయం ప్రారంభోత్సవం లో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. స్వయంగా రూ. 1.50 లక్షల నిధులతో తయారు చేయించిన సీతారాముల, ఆంజనేయ స్వామి వార్ల పంచలోహ విగ్రహాల ప్రతిష్ట,ప్రత్యేక హోమం, కుంభాబిషేకాదికార్యాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యుగంధర్ రెడ్డి, జెడ్పీటీసీ స్వరూపమహేంద్రరెడ్డి, డివిజన్ అధ్యక్షులు గురు శంకర్, మండల పార్టీ అధ్యక్షులు కొండా రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం : ఆర్డీవో

ప్రజాశక్తి - గూడూరు

క్రీడలతో శారీరక ధారుఢ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని హెచ్ డీ ఎరీనా షటిల్ బాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో ది యంగ్ గూడూర్ షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి షటిల్ క్రీడా పోటీల ముగింపు సమావేశంలో బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ, డీఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ చిన్న తనం నుండి ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో రాణించాలన్నారు. క్రీడల అభివద్ధికి పాటుపడుతున్న వైజీఎస్బీఏ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఇకపై క్రీడలలో రాణించిన వారికి, వివిధ క్రీడల అభివద్ధికి దోహదపడుతున్న సంస్థలకు సేవా పురస్కారాలు అందిస్తామని సభికుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణంలో క్రీడా వాతావరణం ఉందన్నారు. వైజీఎస్బీఏ గౌరవాధ్యక్షులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైజీఎస్బీఏ గత 12 ఏళ్లుగా షటిల్ క్రీడాభివద్ధికి విశేష కషి చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, ఆధ్యక్షులు షేక్. జమాలుల్లా, హొటల్ మహేంద్ర ఎలైట్ అధినేత కోట రామారావు, ఐతా శ్రీహరి, సోమిశెట్టి చెంచురామయ్య, పాల్గొన్నారు



నిత్యావసర ధరలపై... సిపిఎం 'ఆగ్రహ' భేరి

గూడూరులో..

రేణిగుంటలో...

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

'ధరలు పెంచుకుంటూ పోతే పాలకులకు పతనం తప్పదు.. ఎన్నాళ్లని, ఎన్నేళ్లని జనం భరిస్తారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రోజురోజుకూ ఆగ్రహం పెరుగుతోంది.. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెబుతారు.. గ్యాస్, పెట్రోల్, నిత్యావసర సరుకులు, కరెంట్ ఛార్జీల భారం కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి..' అని సిపిఎం శ్రేణులు మండిపడ్డాయి.. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో మండల కార్యాలయాల వద్ద సిపిఎం సమరభేరి నిరసనలు హోరెత్తాయి.

తిరుపతి టౌన్ : సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం సమరభేరి జరిగింది. నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, నాయకులు ఎస్.జయచంద్ర మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలను, కరెంట్ ఛార్జీలను పెంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. ప్రజలపై భారాలు తగ్గించకపోతే గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఖాళీపోస్టులను భర్తీ చేయాలని, టిటిడి కాంట్రాక్టుకార్మికులకు టైంస్కేల్ అమలు చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని సిఎం నిలబెట్టుకోవాలన్నారు. ప్రజాపంపిణీ ద్వారా చక్కెర, పామాయిల్, కందిపప్పు వంటి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. అనంతరం అర్బన్ తహశీల్దార్ వెంకటరమణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.జయచంద్ర, పి.సాయిలక్ష్మి, కె.వేణుగోపాల్, పి.చిన్న, పి.బుజ్జి, నగర కమిటీసభ్యులు ఎం.నరేంద్ర, పి.రమేష్‌బాబు, ఎండి శ్రీనివాసులు, ఆర్.మల్లికార్జునరావు, ఎ.రాధాక్రిష్ణ, జయంతిటి.రాధ, పి.మునిరాజా, తంజావూరు మురళి పాల్గొన్నారు. రూరల్‌లో సుమన్, నీలకంఠం, శేఖర్, నరేంద్ర వేణుగోపాల్ పార్థసారథి, మల్లికార్జున , శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

గూడూరులో.. సిపిఎం సమరభేరికి పట్టణ ప్రజలతో పాటు, చుట్టుపక్కల గ్రామాలనుంచి వందలాదిమంది విచ్చేసి, సమస్యలపై అర్జీలు ఇచ్చారు. మాయాబజార్‌లోని సిపిఎం కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకూ ర్యాలీ జరిగింది. ధర్నా ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.పుల్లయ్య, నాయకులు జోగి శివకుమార్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కేజీ ఉల్లిపాయలు వంద, కేజీ టమోటా 200 ధర పలికిన దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు. నాయకులు బి.గోపీనాథ్, బివి రమణయ్య, ఎన్.సురేష్, ఎ.ప్రసాద్, కోట రమణయ్య, గజ్జల రాజగోపాల్, ఆర్.శ్రీనివాసులు, గుర్రం రమణయ్య, పుట్టా శంకరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో స్పందిస్తూ ఇళ్లులేని వారికి 90 రోజుల్లో అర్హులకు ఇస్తామన్నారు. అనుభవంలో ఉన్న భూములకు ఎటువంటి వివాదాలు లేకుండా ఉంటే పరిశీలించి పట్టాలిస్తామన్నారు. శిథిలావస్థలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని పునర్నిర్మాణం చేసే విషయమై టెండర్లు పిలుస్తామన్నారు.

నాయుడుపేటలో.. : సచివాలయం ఎదుట శివకవి ముకుంద ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ట్రూఅప్, సబ్‌ఛార్జీలు, కష్టమర్, ఫిక్స్‌డ్, ఎస్టాబ్లిష్‌మెంట్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ ఛార్జీల పేరుతో రకరకాల వడ్డనలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రకళ, ప్రతాప్, జగ్గయ్య, భాస్కర్, రత్నమ్మ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... బీజేపీ పాలనలో నిరుద్యోగం తారా స్థాయికి చేరిందని సీపీఎం నాయకులు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా సోమవారం సీపీఎం నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. మోదీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను అధిగమించడంలో విఫలమైందని సీపీఎం పట్టణ బాధ్యుడు గంధం మణి విమర్శించారు. ధరల స్థిరీకరణ, నియంత్రణలో సైతం మోదీ సర్కార్ చతికిలపడిందన్నారు. కుమార్, ఈశ్వరయ్య, వెలివేంద్రం, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. నగిరి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను మంత్రి ఆర్‌కె రోజా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆర్.వెంకటేష్, వై.నందయ్య మాట్లాడుతూ 27వ వార్డు ఎస్టీ కాలనీలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మజ్జిగుంట దగ్గర ఉన్న దాసరిండ్లకు ఇంటి పట్టాలివ్వాలన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఎస్ పురుషోత్తం, సిపిఎం నాయకులు ఏ. విజయ్, కేశవ, కె ఆర్ సుబ్రహ్మణ్యం పిళ్లై, సుధాకర్, యాసిన్ భాష, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేణిగుంటలో.. గువ్వలకాలనీ ఎస్టీల ఇళ్లు కూల్చకుండా రైల్వే ట్రాక్ లైన్ మ్యాప్ మార్చాలని, జగనన్న పట్టాలకు ఇంటి పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేణిగుంట ఎంపిడిఓ కార్యాలయం వద్ద సిపిఎం సమరభేరి జరిగింది. సమస్యలపై ఈవోపిఆర్‌డి రత్నప్రభకు వినతిపత్రం ఇచ్చారు. డిఎస్‌సి నిర్వహించి ఏకోపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.హరినాథ్, ఒ.వెంకటరమణ, ఎంపిటిసి ఎన్.రాజేశ్వరి, అలీబాబా, సెల్వరాజ్, ఎన్.శివానందం, కె.ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పాకాల : నిత్యావసర ధరలు తగ్గించాలని, మోటార్లకు మీటర్లు బిగించరాదని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం సీనియర్ నాయకులు మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసన్నమూర్తి, లక్ష్మయ్య, ఆనంద్, వెంకటరమణ, గోవిందయ్య, రవి పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

కుమార్ హంతకులను అరెస్టు చేయాలి

దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్

దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చర్చలు జరుపుతున్న వి.నాగరాజు

ప్రజాశక్తి - సత్యవేడు

కుమార్‌ను హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేయాలని దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్‌చేశారు. సత్యవేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద 'చలో సత్యవేడు' పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, కెవిపిఎస్ జిల్లాకార్యదర్శి అరుణాచలం, సిపిఐ నాయకులు చిన్నిరాజ్ మాట్లాడుతూ కుమార్‌ను చంపిన హంతకులను అరెస్టు చేయడంలో శ్రీసిటీ పోలీసులు చట్టానికి వ్యతిరేకంగా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పెత్తందారుల కొమ్ముగాయడం విమర్శలకు తావిస్తోందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి కుమార్‌ణు హత్య చేసిన హంతకులను అరెస్టు చేయకుంటే జిల్లావ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. శ్రీసిటీ పోలీసులు హంతకులను అరెస్టు చేయడంలో ఎందుకు జాప్యంచేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. శ్రీసిటీ పోలీసుల వ్యవహారశైలి రాజ్యాంగానికి, చట్టాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. పదవులు పొందిన ఎంఎల్ఎ, ఎంపిలు దళిత ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. విసికె నాయకులు శాంసన్, అరుణ్ మాట్లాడుతూ కుమార్ భార్య గౌరి ఫిర్యాదు మేరకు హంతకులను అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆర్మీ నాయకులు రాజా, యతీస్‌రాజ్, ధనంజయులు, రాఘవయ్య, ఎం.రమేష్, బాష, రమణయ్య, నాగలాపురం నాగరాజు, మునిచంద్ర, మురగేష్ పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

కలెక్టర్ దృష్టికి, శ్రీసిటీ పోలీసుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తహశీల్దార్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

పుత్తూరులో..

తాగునీటి సౌకర్యం కల్పించాలి

పుత్తూరు టౌన్ : పట్టణంలోని 27వ వార్డు భోజనెత్తం ఎస్టీ కాలనీకి తాగునీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం నాయకులు ఆర్.వెంకటేష్, దళిత గిరిజన జిల్లా కార్యదర్శి వై.నందయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కెఎల్‌ఎం రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కమిషనర్ స్పందిస్తూ పైప్‌లైన్ వేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



శ్రీకాళహస్తిలో..

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

విద్యను నేర్పి, విజ్ఞానం, వివేకం నింపి నాగరికత నేర్పించి,
మనజీవితానికి అర్థం తెలిపి, మనకు విలువను పెంచి
మనజీవితంలో మానవత్వపు వెలుగులు నింపే
వారే " గురువు. "ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

ఓబుల వెంకటరమణా రెడ్డి
డైరెక్టర్

ఓబుల ఆనంద రెడ్డి
డైరెక్టర్

ESTD 1990
LOOK UP AIM HIGH

నలంద హై స్కూల్
డే కమ్, రెసిడెన్షియల్
కొత్తపల్లి, తిరుపతి - 517501.
సెల్ : 94407 93247, 94909 07045

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

విద్యను నేర్పి విజ్ఞానం, వివేకం నింపి
నాగరికత నేర్పించి, మన జీవితానికి
అర్థం తెలిపి, మనకు విలువను పెంచి
మన జీవితంలో మానవత్వపు
వెలుగులు నింపే వారే " గురువు. "
ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

కె. గుర్రప్ప
ప్రధానోపాధ్యాయులు

మున్సిపల్ ప్రాథమిక పాఠశాల,
ఎ.యం. పుత్తూరు, శ్రీకాళహస్తి.

'స్పందన'కు 319 అర్జీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన జిల్లా ఇంఛార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 319 అర్జీలు రాగా ఇందులో శాఖల వారీగా రెవెన్యూ శాఖకు సంబంధించి 224, మండల లెవెల్ కో ఆర్డినేటర్ కమిటీ8, వ్యవసాయం 3, జిల్లా పంచాయతీ 2, జిల్లా విద్యాశాఖ 5, మండల ప్రజాపరిషత్ 6, నగర పాలకసంస్థ 2, డిఎంహెచ్ఓ 3, పోలీసు శాఖ 7, జిల్లా పరిషత్ 1, జిల్లా రిజిస్టర్ అండ్ స్టాంప్స్ 1, ఎస్ఈ ఆర్‌డబ్ల్యూఎస్ 1, ఎస్ఈపిఆర్ 1, ఎస్ఈ ఆర్అండ్ బి1, ఎస్ఈ ఇరిగేషన్ శాఖ 2, డిసిహెచ్ఎస్ 3, ఏపిఎస్ఆర్‌టిసి 2, సోషల్ వెల్ఫేర్‌శాఖ 1, సర్వేశాఖ 6, డిఆర్‌డిఏ 4, హెచ్‌పిసిఎల్ 1, డిఎస్ఎల్ఓ 1, హౌసింగ్ శాఖ 1, డిఎల్‌డిఓ 1, ఎపిఎస్ పిడిసిఎల్ 2, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ 1, నేషనల్ హైవే 1, సిరికల్చరల్ 1, డ్వామా 2, పెన్షన్, రేషన్‌కార్డులు. ఇతరులు 25, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా ఇంఛార్జి కలెక్టర్, డిఆర్ఓకు తమ వినతులను అందజేశారు.

స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో..

అలసత్వం చేయకండి: ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్‌పి. రిషాంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్‌పి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, డిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. మొత్తం 40 ఫిర్యాదులు అందగా వాటిలో చీటింగ్ 2, కుటుంబ తగాదాలు 4, వేధింపులు 2, ఇంటి తగాదాలు 3, భర్త వేధింపులు 3, భూతగాదాలు 8, మిస్సింగ్ కేసు 1, దారి తగాదాలు 3, పోలీస్ సేవలు 4 ఉన్నాయి.

'స్పందన'కు ఏడు వినతులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మొత్తం ఏడు వినతులు అందినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించాలని పలువురు నగర ప్రజలు వినతిపత్రాలు అందించారు. ప్రజల నుంచి అందిన వినతులపై శాఖాధిపతులు సత్వరం విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ 3, ప్రజారోగ్య విభాగం 1, రెవెన్యూ 1, టీపీవో 1, హౌసింగ్ 1 చొప్పున మొత్తం 7 వినతులు అందాయి. ఎంహెచ్వో డా. లోకేష్, మేనేజర్ తనూజ, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటలపోటీలు

ప్రజాశక్తి- పలమనేరు: ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరికీ మండలంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో మండల విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో సోమవారం త్రోబాల్, కబడ్డీ, ఫాస్ట్‌వాక్, వాలీబాల్, రన్నింగ్‌రేస్ వంటి ఆటలపోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు. ఈపోటీలలో గెలుపొందిన వారికి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఈనెల 5వ తేదీ మంగళవాం పలమనేరు లయన్స్ క్లబ్‌లో బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారులు పి. లీలారాణి, బాలసుందరం తెలిపారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరంలోని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిత్యావసరాల ధరలు అదుపు చేయాలని కోరుతూ మంగళవారం సిపిఎం సీనియర్ నాయకులు పి.చైతన్య, నగర కార్యదరఇశ కె.సురేంద్రన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో స్లమ్మ్ ఏరియాల్లో అభివద్ధి నామమాత్రంగా ఉందని, ప్రజలకు అవసరమైన తాగునీరు, డ్రైనేజీ కాలువలు, రేషన్ సరుకులు, వీధిలైట్లు ఉన్నా వెలుగకపోవడం, దళితుల కాలనీకు దారి లేకుండా చేయడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఈసమస్యల పరిష్కారం కొరకు సిపిఎం గతంలో అనేక పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. అలాగే ఇరువారం ప్రాంతంలో వందలాది మంది పేదలు నివసిస్తున్నారని వారికి డ్రైనేజీ కాలువ, తాగునీటి సౌకర్యం కల్పించాలని, హైవే పక్కన సర్వీస్ రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. రాజీవ్ నగర్ ప్రజలు నీవానదిలో డ్రైనేజీ వాటర్ కలిసి నీరు నిలిచిపోతుందని దీనివల్ల ప్రజలకు అనేక రోగాలబారిన పడుతున్నారని వెంటనే శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మున్సిపల్ అధికారులకు అర్జీని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కళావతి, జోసఫ్, అర్జున్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భువనేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసర ధరలు వెంటనే తగ్గించాలని పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తేవాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేకప్యాకేజీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శివప్ప, నాయకులు కావేరి, రెడ్డప్పబాబు, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న భువనేశ్వరి

నూతన ఆర్‌బికె, సచివాలయాలు ప్రారంభం

సచివాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే,జడ్పీ చైర్మన్

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు రూరల్ మండల పరిధిలోని కొలమాసనపల్లె -2 సచివాలయం పరిధిలోని ఎగువ కళ్యాడు, ఎం.కళ్యాడు, మాదిగ బండ, కలిబండ, ఎర్రగుండెపల్లి, పాలమకూలపల్లె, దిగువ మారుమురు, చెన్నుపల్లి, ఏ కళ్యాడు, దిగువ కళ్యాడు గ్రామాలలో ఎమ్మెల్యే వెంకటే ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఒకవైపు జోరు వాన కురుస్తున్న లెక్కచేయకుండా 442 గహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైయస్ జగనన్న ప్రభుత్వ హాయంలో అర్హత ఉంటే చాలు అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. గడప గడపకు వెళ్లి నాలుగేళ్ల వైసిపి పాలనలో సీఎం జగనన్న అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారికి బుక్లెట్ అందించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.96 లక్షల 80 వేల రూపాయలతో నూతనంగా నిర్మించబడిన మహిళ సహకార సంఘం డెయిరీ, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయాల భవనాలను జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, జడ్పిటిసి, మల్లిక రంగనాథం, బాలాజీ నాయుడు, చెంగారెడ్డి, విశ్వనాథరెడ్డి, రాజారెడ్డి, తిరుమలేష్, గజేంద్ర, సర్పంచ్ గోవిందస్వామి, ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి

కారుణ్య నియామక పత్రాలందించిన మేయర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉద్యోగ విధులను చిత్తశుద్ధితో నిర్వహించి నగరపాలక సంస్థకు మంచిపేరు తేవాలని నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. నగరపాలక సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా ఒకరికి, మెడికల్ ఇన్వాలిడేషన్ కింద ఒకరికి ఉద్యోగ నియామక పత్రాలను మేయర్ సోమవారం అందించారు. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అభ్యర్థుల దరఖాస్తులు మేరకు శుక్రవారం ధవపత్రాలను పరిశీలన, కుటుంబసభ్యుల విచారణచేపట్టి ఉద్యోగ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. నగర పాలక సంస్థలో గ్యాంగ్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన కె.సెల్వరాజ్ కుమార్తె కె.గుణవతికి గ్యాంగ్ మజ్దూర్ గాను, మెడికల్ ఇన్వాలిడేషన్ కింద ఏసీ శేఖర్ కుమారుడు ఏసీ లోకేష్‌ను గ్యాంగ్ మజ్దూర్‌గా నియమించారు. సోమవారం నగర మేయర్ ఎస్.అముద వీరికి ఉద్యోగ నియామకపత్రాలను అందించారు. కార్యక్రమంలో మేనేజర్ తనూజ పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందిస్తున్న నగర మేయర్

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

ప్రజాశక్తి-గుడిపల్లి: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాపరిరక్షణ సమితి (రి), తిరుపతి వారు వివిధ అంశాలలో ప్రతిభ చూపిన 12 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2023ను ప్రకటించడం జరిగింది. ఈఅవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సావేరి అతిథిగహం, సెమినార్ హాల్‌లో జరిగింది. ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ తోట వెంకటస్వామికి ద్రావిడ భాషలలో ఉన్న ప్రతిభ, చేసిన కషిని గుర్తిస్తూ 'ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2023' ను ప్రదానం చేయడం జరిగింది. ప్రచురణల విభాగంలోని అధ్యాపకులు, సిబ్బంది వెంకటస్వామిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



ఉత్తమ ఉపాధ్యాయులగా నలుగురు ఎంపిక

యాదమరి:జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు మండలంలో నలుగురు ఎంపిక అయ్యారని మండల విద్యాశాఖ అధికారి రుక్మిణి తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాద్యయ అవార్డులు హైస్కూల్ విభాగం కష్ణారెడ్డి (యాదమరి హైస్కూల్) షబీర్‌బాష (వరిగపల్లె విభాగం), ప్రాథమికపాఠశాలలో జె.హిమబిందు (వరిగపల్లె ప్రైమరీ), ఎం.గుణశేఖర్ (పాచిగుంటప్రైమరీ)లకు ఉత్త ఉపాధ్యాయులుగా అవార్డు రావడం సంతోషంగా ఉందని ఎంఈవో1,2 రుక్మిణీ, ప్రసాద్ తెలిపారు. అలాగే కనాకాచారి, మదన్ మోహన్, అమర్‌నాథ్‌రెడ్డి, శివప్రసాద్, సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన హిమబిందు, కృష్ణారెడ్డి, గుణశేఖర్

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జయలక్ష్మి

పలమనేరు: 2023 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులుగాను పలమనేరు మండలంలోని ఎంపీపీఎస్ సాకేఊరు రూరల్ పాఠశాలలో పనిచేస్తున్న ఆర్.జయలక్ష్మి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి లీవులు వాడకుండా పాఠశాలకు వెళ్ళి విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థుల మానసిక ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి కషి చేయడంతో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు సాధించారని ఎంఈవోలు లీలారాణి, సి.బాలసుబ్రమణ్యం తెలిపారు.

జయలక్ష్మి

బంగారుపాళ్యం: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇద్దరు మహిళా ఉపాధ్యాయులు ఎంపికైనట్టు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న భారతి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రమాదేవి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని, వీరికి చిత్తూరు జిల్లా కేంద్రంలో అవార్డులను ప్రధానం చేయనున్నట్టు తెలిపారు. ఉత్తం ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి జనవిజ్ఞాన వేదిక జిల్లాసభ్యులు అరుణ్ శివప్రసాద్ అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి - యాదమరి: షేర్ జీసస్ మినిస్ట్రీ ఫౌండేషన్ ద్వారా కె.గొల్లపల్లి హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ బాలికలకు స్టడీ మెటీరియల్స్ అందించారు. సోమవారం కాశిరాల ఉన్నత పాఠశాల చదువుతున్న ఇంటర్మీడియట్ బాలికలకు రూ.33 వేలు విలువ కల స్టడీ మెటీరియల్‌ను షేర్ మినిస్ట్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జోసెఫ్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదపిల్లలు చదువుకునేందుకు పేదరికం అడ్డు కాకూడదనే ఉద్దేశంతో తమ సంస్థ ద్వారా స్టడీ మెటీరియల్స్, నోట్‌బుక్స్ అందించడం జరిగిందని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని పేదవిద్యార్థులకు చదివించేందుకు తమసంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని వారికి సహాయ సహకారాలు అందించేందుకు కషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణలపై తహాశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని పెద్దచెల్లారగుంట పంచాయతీ పరిధిలోని తాతరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రధాన రహదారి, పుంగనూరు రోడ్డు నుండి తాటిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్లు చుట్టుపక్కల ఉన్న రైతులు ఆక్రమించుకున్నారని గ్రామస్తులు సర్పంచ్, ఎంపిటిసిలకు తెలిపారు. వారు స్పందించి గ్రామస్తులతో కలిసి తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ నారాయణరెడ్డి మాట్లాడుతూ తాతిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే చుట్టుపక్కల రహదారులు స్మశాన వాటికకు వెళ్లే దారి దురాక్రమణ పాలయ్యాయని, వాటిని సర్వే చేయించి సరిహద్దులు చూపాలని కోరారు. ఎంపీటీసీ అభినవ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే
కఠిన చర్యలు : ఏఎస్ఐ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఆటోడ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనం నడిపితే కఠిచన చర్యలు తప్పవని ఏఎస్ఐ వెంకట నరసింహులు హెచ్చరించారు. సోమవారం స్థానిక పుంగనూరు- కడపనత్తం, పలమనేరు కుప్పం రోడ్లలోని ఆటోస్టాండ్‌లో ఆటో యూనియన్ లీడర్ ఆజాద్ సమక్షంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ గోపి ఆటోడ్రైవర్లకు ఏఎస్ఐ రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగించారు.

ఏపీ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం
ఉపాధ్యక్షులుగా భాస్కరరావు

ప్రజాశక్తి- యాదమరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఉపాధ్యక్షులుగా పూజారి భాస్కరరావు ఎంపికయ్యారు. రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఎన్నికలు ఈనెల 3వ తేదీన ఏలూరులోని రెవెన్యూ భవనంలో జరిగాయి. 5వ జోన్ జిల్లాలు అయిన తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాల వైస్ ప్రెసిడెంట్‌గా యాదమరి మండలం, 14 కండిగ ముస్లింవాడ, జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాల ఉర్దూ నందు పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు పూజారి భాస్కర్ రావుని ఎన్నుకోవడం జరిగింది.

దళితులను కట్టేసి కొట్టిన
వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పలమనేరు: మంచిర్యాల జిల్లా మందమరి మండలం యాపల్ ప్రాంతంలో ఇద్దరు దళిత యువకులను కట్టేసి కొట్టిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ డిమాండ్ చేసింది. సోమవారం పలమనేరు పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయంలోమరవికుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శి డివి మునిరత్నం, వేలాయుధం మాట్లాడుతూ ఆ ప్రాంతం గొర్రెల యజమాని కొమురాజుల రాములుకు చెందిన మేక కనిపించకపోవడంతో తన వద్ద కాపరిగా ఉన్న తేజ, అతని స్నేహితుడు కిరణ్‌పై అనుమానంతో ఇద్దర్ని షెడ్డుకు పిలిపించుకొని కాళ్లు చేతులు కట్టేసి కొట్టడం దుర్మార్గమైన చర్యగా అన్నారు. ఈ విషయాన్ని సెల్‌ఫోన్ ద్వారా చిత్రీకరించి ప్రచారం చేయడం అత్యంత దారుణమన్నారు. శ్రీరాములపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అతని ద్వారా దళితులకు యువకులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. యువజన అధ్యక్షులు, సోమురాజు, సుబ్బమ్మ, సరస్వతి, సుబ్రహ్మణ్యం, ఆనందప్ప, మేఘనాథం, సుబ్బు, వెంకటరమణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయాలని జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక జెడ్పి సమావేశంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు, జడ్పీ సిఈఓ యం.ప్రభాకర్‌రెడ్డిలతో కలసి జిల్లా ప్రజాపరిషత్ 1,2,4,7 స్థాయిసంఘ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణనీటి సరఫరా, పంచాయతీ విద్యుత్, డిఆర్‌డిఏ, డ్వామా, పౌరసరఫరాల, విద్యా, సర్వశిక్ష అభియాన్, వైద్యఆరోగ్య, వైద్యవిధాన పరిషత్, జిల్లా పరిశ్రమల శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుగానే గుర్తించి అవసరమైన చోట్ల బోరులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. జగనన్న కాలనీలలో తాగునీరు, విద్యుత్, పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధితశాఖ అధికారులు ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి అవసరమైన రైతులకు విద్యుత్ మోటార్స్ కనెక్షన్లు, ట్రాన్స్ఫర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. పెద్దపంజాణి మండలంలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి పనులు జరగడంలేదని ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎందువల్ల పనులు జరగలేదని పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ,వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజీ హెల్త్‌క్లినిక్‌లు, డిజిటల్ గ్రంథాలయాల సంబంధించి అక్టోబర్ 30 నాటికల్లా పూర్తి చేయాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు కొందరు ఈసమావేశాలకు రావడంలేదని, ఇకపై తప్పనిసరిగా హాజరుకావాలని హాజరుకాని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు అందజేస్తున్న రేషన్‌బియ్యాన్ని కుప్పం, పలమనేరు, నగరి డివిజన్లలో పక్కా రాష్ట్రాలకు తరలిస్తున్నారని, దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులు దష్టిపెట్టాలని సూచించారు. అదేవిధంగా జిల్లా మండలస్థాయిలలో పౌర సరఫరాశాఖకు సంబంధించి ఎఫ్‌పి షాప్‌లకు విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారని, దీనికి సంబంధించి విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని తహాశీల్దార్లకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. 'ఆడుదాం ఆంధ్ర' సంబంధించి గ్రామ,వార్డు సచివాలయాలు, నియోజకవర్గాలు, జిల్లా స్థాయిలో నిర్వహించే అడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి సర్పంచులు, జడ్పీటీసీ, ఎంపిపిలతో ఈనెల 7వ తేదీన నాగయ్య కళాక్షేత్రంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా అందరూ హాజరుకావాలని సూచించారు. ఈనెల 18 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు కాణిపాకం శ్రీకాణిపాక స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లకు సంబంధించి ఈనెల 8న సాయంత్రం 3గంటలకు కాణిపాకంలో పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, గ్రామీణ నీటిసరఫరా, పంచాయితీ, సమాచార పౌర సంబంధాల శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేష్ ఆహ్వానించారు.

తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటర్ల జాబితా సవరణను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి కార్యాలయం నుంచి ఓటర్ల జాబితా నుండి తొలగించిన పేర్లకు సంబంధించి రీవెరిఫికేషన్, రేష్నలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ స్టేటస్, ఎపిక్ జనరేషన్ అండ్ స్టేటస్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌కు జిల్లా నుంచి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈసందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ ఆర్డీఓలు, తహశీల్దార్లతో మాట్లాడుతూ ఈఆర్ఓ లాగిన్‌లో ఉండే ప్రతి క్లెయిమ్‌ను డిస్పోస్ చేయాలని, ఇంటింటి సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే ఫారం -6,7,8ల కింద పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను బిఎల్‌ఓలకు అసైన్ చేయాలని ఆదేశించారు. ఇదివరకే బిఎల్ఓల వద్ద పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి నిర్లక్ష్య ధోరణి తగదనిహెచ్చరించారు. ఈవిషయంలో ఆర్డీఓలు, తహశీల్దార్‌లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు.

వీడియో కాన్ఫెరెన్స్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్

రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోండి..

జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు: ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు ప్రభుత్వం రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తుందని జెడ్పి వైస్‌చైర్మన్ బి.ధనుంజయ రెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక జడ్పీ సమావేశంలో జడ్పీ సీఈఓ.ప్రభాకర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కుమారి రమ్య, తవణంపల్లి, జడ్పీటీసీ, మహిళ సంక్షేమ జడ్పీ స్థాయి సంఘ కమిటీ చైర్‌పర్సన్ భారతిలతో కలసి జిల్లా ప్రజాపరిషత్ 3,5,6 స్థాయి సంఘ సమావేశాలు వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యాన, పట్టు పరిశ్రమ, మత్స్య, సూక్ష్మనీటి సాగు, అటవీశాఖ, జిల్లా మహిళ శిశు సంక్షేమ, షెడ్యూల్ కులాలు, వెనుకబడిన తరగతులు, గిరిజన, మైనార్టీ సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, ఏపిఇడబ్ల్యు ఐడిసి శాఖల ప్రగతిపై సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పీ వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ రైతులకు ప్రత్యామ్నాయ పంట వేసుకునుటకు రాయితీపై ఉలవలు, ఎరువులు, పంపిణీ చేయడం జరుగుతుందని, అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా పొందవచ్చు అని తెలిపారు. 5 ఎకరాల లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు డ్రిప్పు పరికరాలను 90శాతం రాయితీతో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఏనుగుల బారి నుండి పంటలను ప్రజలను రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ అభివద్ధికి పౌష్టికరమైన ఆహారం అందించుటకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్టును అందజేయడం జరుగుతుందని, ప్రతినెలా మొదటి శుక్రవారం, మూడవ శుక్రవారం గర్భవతులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ కిట్టుకు సంబంధించిన పది రకాల వస్తువులను వారి ఇంటి వద్దనే వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వసతి గహాల్లో నీటి సమస్యలున్న వాటిని పరిశీలించి నివేదికను జడ్పీ సీఈఓకు అందజేయాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు.

- సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్‌చైర్మన్ ధనుంజయ రెడ్డి

అవకాశాలు అందిపుచ్చుకోండి..

ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్

ప్రజాశక్తి- నగరి: కళాశాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని బాగా రాణించాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. గత నెల 8వ తేదీ నుంచి ఈ నెల 2వ తేదీ వరకు 21 రోజుల పాటు విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాలు, ప్రత్యేకతలు, సంస్థ ప్రవర్తనా నియమావళి గురించి వివరించారు. ఉన్నత విద్యాసంస్థలలో ఎన్ఈపీ 2020 లక్ష్యాలు, యూజీస్థాయిలో యూజీసీ కొత్త కరిక్యులర్ ఫ్రేమ్‌వర్క్ సౌకర్యవంతమైన ఎంపిక ఆధారిత క్రెడిట్ సిస్టమ్‌ను విద్యార్థులకు వివరించారు. వివిధ సెమిస్టర్లలో అందించే మల్టీ- డిసిప్లినరీ కోర్సులు, నైపుణ్యం పెంపొందించే కోర్సుల గురించి, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్‌లు, స్వల్పకాలిక, సెమిస్టర్ ఇంటర్న్ షిప్ గురించి విశదీకరించారు. కళాశాల స్థాయిలోని జేకేసీ, కెరీర్ గైడెన్స్ విభాగాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచడానికి ఆన్లైన్ కోర్సులను అందించే వివిధ ఆన్లైన్ ప్లాట్‌ఫామ్‌ల గురించి అవగాహన కల్పించారు. భారత ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న ఆన్లైన్ పోర్టల్ అయిన 'స్వయం' గురించి వివరించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, డబ్ల్యుఈసీ, ఎకో క్లబ్ సంస్థల గురించి, బోధన, అభ్యాసంలో ఈలెర్నింగ్, ఐసీటీ సాధనాల పాత్రను తెలియజేశారు. కళాశాలలో విద్యార్థుల ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న డిజిటల్ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలను స్పష్టం చేశారు.

'కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం'

డిసిసి వైస్ ప్రెసిడెంట్ మణి కష్ణ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని డీసిసి వైస్ ప్రెసిడెంట్ మణి క్రిష్ణ తెలిపారు. సోమవారం మండలంలో కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయి, మండల స్థాయి కమిటీల ఏర్పాటుకు పాతపాళ్యం, పుల్లూరు క్రాస్, క్షీరసముద్రం, ఎన్ఆర్ పురం తయ్యూరు, మెదవాడ పంచాయతీలలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే, కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదల అభివద్ధి చెందారని, ఇంకా ఏ పార్టీలోనూ పేదల అభివద్ధిని పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అందరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సుబ్బరాయులు, పుష్పరాజ్, బుజ్జి పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని గురజాల జగన్ మోహన్ ఛారిటబుల్ ఫౌండేషన్ కార్యాలయంలో చిత్తూరు నగరం, 9వ వార్డు మూడవ గేటు భరత్ నగర్ కాలనీ నిరుపేద కుటుంబానికి ఆటో డ్రైవర్ ఇలంగోవన్ కుమార్తె పవిత్రకి ఉన్నత చదువులు, ఐఎఎస్ కోచింగ్ కోసం ఫౌండేషన్ తరపున సంస్థ ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు విద్యార్థి పవిత్రకు రూ. 50,000లు నగదును అందించారు.

కార్తీక్‌కు జిజేఎం ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇటీవల ఏనుగు దాడిలో గాయపడి వేలూరు సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్తిక్‌కు జిజేఎం ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు గురజాల చెన్నకేశవ నాయుడు సిఎంసిలో బాధితుడ్ని పరామర్శించి వైద్యఖర్చుల నిమితం రూ.25వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. సర్పంచ్ అనుగింటి ఉదయ్, టిడిపి నాయకులు మదుసూధన్ నాయుడు వున్నారు.

భవిష్యత్ గ్యారెంటీపై సమావేశం

ప్రజాశక్తి- వెదురుకుప్పం, కార్వేటినగరం: బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంకు సంబంధించి కార్వేటినగరం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండల క్లస్టర్లు, ఇన్‌ఛార్జిలు, బూత్ కన్వీనర్‌లతో మండలంలో చేపట్టే బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతిగ్రామంలోకి తీసుకువెళ్లాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. రాష్ట్రంలో వైసిపి అరాచకాలు, అక్రమ కేసులు, అక్రమ ఇసుక రవాణాపై ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యకర్తలందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, నాయకులు వాసుదేవరెడ్డి, రవియాదవ్, కేశవులు, జయచంద్రన్, శేఖర్ యాదవ్, సోమశేఖర్ యాదవ్, రవి రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి సత్రవాడలో 50మందికి నూతన పెన్షన్లు మంజూరయ్యాయి. సోమవారం పెన్షన్లను స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు లబ్దిదారులకు అందించారు. రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నిరంతరం ప్రజాసేవలోనే కొనసాగుతోందని అన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బాలన్, జిల్లా నేత అనుబంధ సంఘం అధ్యక్షులు కన్నాయిరం, వైసిపి నాయకులు అయ్యప్ప, జగన్, కేశవన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి- నగరి: మండలంలోని బుగ్గఅగ్రహారంలో టిటిడి అనుబంధంలో ఉన్న అన్నపూర్ణాదేవి సమేత కాశీవిశ్వేశ్వర ఆలయంలో సోమవారం దాతలు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయానికి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తిరుపతి తుమ్మలగుంటకు చెందిన ప్రత్యేష అనే దాత ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్నదానం చేశారు. ఆలయంలో అన్నదానం చేయదలచిన వారు ముందురోజు పేరు నమోదు చేసుకోవాలని టెంపుల్ ఇన్స్‌పెక్టర్ గుణశేఖర్ తెలిపారు.

'మెడికల్ సీట్లలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మెడికల్ సీట్లలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని లేకుంటే బీసీలే వైసిపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తారని బీసీల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు షణ్ముగం తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో మెడికల్ విద్య కన్వీనర్ కోటాలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై డిఆర్ఓ రాజశేఖర్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమ పథకాలను రద్దుచేసే మోసం చేసిందన్నారు.

సమావేశాలకు సభ్యులు తప్పనిసరి

జెడ్‌పి చైర్మెన్ శ్రీనివాసులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పి చైర్మెన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా ప్రజాపరిషత్ నిర్వహించే స్థాయి సంఘ సమావేశాలు, జడ్పీ సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా జిల్లాస్థాయి అధికారు హాజరు కావాలని జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక జడ్పీ సమావేశ జడ్పీ వైస్‌చైర్మన్లు ధనుంజయ రెడ్డి, రమ్య తోనంపల్లి, జడ్పిటిసి భారతి, జెడ్పిసిఓ ప్రభాకర్ రెడ్డితో కలిసి సోమవారం నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ జిల్లా ప్రజాపరిషత్ నిర్వహించే స్థాయి సంఘ సమావేశాలు, జడ్పీ సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని, అత్యవసర పనులుంటే జడ్పీ సీఈఓ లేదా జిల్లా కలెక్టర్ నుంచి అనుమతులు పొందాలని, జిల్లా స్థాయి అధికారులు కాకుండా కిందిస్థాయి అధికారులు జడ్పీ సమావేశాలకు వస్తే అనుమతించబడదని తెలిపారు. వర్షాలు లేక పడమటి మండలాలు తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అలాంటి సమస్యను ప్రాథమికంగా తీసుకొని తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల బోరులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులు సూచించారు. వర్షాల భావం లేనందున మిట్ట ప్రాంతాల్లో చిరుధాన్యాలు వేరుశనగ పంటనష్టం కలిగింది దానిపైన కూడా వ్యవసాయ శాఖ అధికారులు సమగ్రమైన సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వమని చెప్పడం జరిగిందని తెలిపారు. నాడు-నేడులో జరుగుతున్న పనులో పురోగతిపైన వేగవంతం చేయాలన్నారు. కొత్తగా ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి 45 వేల పెన్షన్లను ఇవ్వడం జరిగింది, 1,42,000 రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, 23 వేల, ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లా స్టాండింగ్ కమిటీలలో పూర్తిస్థాయిలో అన్నిసబ్జెక్టుల పైన పారదర్శకంగా చర్చ జరిగిందని, ఈచర్చల్లో కూడా వివిధ శాఖల నుండి రానటువంటి అధికారుల పైన మెమోలు అందజేసి చర్యలు తీసుకోవాల్సిందిగా జడ్పీ చైర్మన్, జడ్పీ సీఈఓను కలెక్టర్ ఆదేశించియున్నారని తెలిపారు.

చంద్రబాబుతోనే మహిళలకు భద్రత సాధ్యం..!

ప్రజాశక్తి- రామకుప్పం: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రంలోని మహిళ భద్రత సాధ్యమని... వారిని అన్ని రంగాల్లో ఆదుకోవడం కోసమే మహశక్తి కార్యక్రమం ద్వారా మహిళ కోసం ప్రత్యేక మేనిఫెస్టో ప్రకటించి వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు టిడిపి సిద్ధంగా ఉందని మండల తెలుగు మహిళానేతలు పేర్కొన్నారు. సోమవారం రామకుప్పం పట్టణంలోని బజారు వీధి, ఇందిరానగర్ కాలనీలలో మహశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను, మహిళాభివృద్ధి కార్యక్రమాలను వివరించి... రానున్న కుప్పం శాసనసభ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించి రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై తమ ఓటును ముద్రించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపిటిసి అలివేలు మంగమ్మ మండల మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు రాణెమ్మ ఇతర మహిళా ముఖ్య నేతలు పాల్గొన్నారు.

మండలంలో 'మహిళా శక్తి' ప్రారంభం

గుడుపల్లి: మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి ప్రవేశపెట్టిన పథకాలు గురించి ఇంటిఇంటికీ వెళ్లి ప్రచారం చేయడంలో భాగంగా మొదట బెగ్గిలిపల్లె గ్రామ పంచాయతీలో 'మహిళాశక్తి' సోమవారం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల పార్టీ అధ్యక్షులు బాబునాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, త్రిలోక్, మాజీ జడ్పిటిసి బెటప్ప నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ హేమంబర్ గౌడు, నియోజకవర్గ యువత అధ్యక్షులు వెంకటేష్, కుప్పం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పలమనేరు పంపింగ్ హౌస్ వద్ద అక్రమ ఇసుక రవాణాను అరికట్టలని పలమనేరు నియోజకవర్గ టిడిపి నాయకులు స్పందన కార్యక్రమంలో సోమవారం డిఆర్ఓ రాజశేఖర్‌ను కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు పట్టణంలో అక్రమ ఇసుక రవాణా చేస్తూ కర్ణాటక రాష్ట్రంలో విక్రయించుకుని లక్షల కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై పట్టణ కౌన్సిలర్లు సునీత శారదమ్మ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించగా వైసిపి కౌన్సిలర్లు అడ్డుకొని దాడికి పాల్పడ్డారన్నారు. టిడిపి నాయకులు పంపింగ్ హౌస్ వద్ద అక్రమ ఇసుక రవాణా పై ఎమ్మార్వోకు పోలీసులకు ఆర్టీఓకు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదన్నారు. దీనిపై స్పందన లో వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు. అధికారులు తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిబాబు, బలరాంశెట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్, మహబూబ్ బాషా, సురేష్, నాగరాజు పాల్గొన్నారు.

కర్నాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కారులో తరలిస్తున్న రూ.58,785ల విలువ గల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం కర్ణాటక బోర్డర్ కెంపాపురం నుండి ఇండికా కారులో కుప్పం మండలం బైరుగానిపల్లి గ్రామానికి చెందిన చిన్నప్ప కుమారుడు బాలకృష్ణ రూ 58,785లు విలువ గల 21 బాక్సుల కర్ణాటక మద్యంను కారులో తీసుకుని వస్తూ ఉండగా కుప్పం పోలీసులు పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పరిష్కారమైన దారి సమస్య

ప్రజాశక్తి-నగరి: ప్రజలపక్షాన నిలబడి పాలించే నాయకులుంటే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారమార్గం ఉంటుందని ప్రస్తుతపాలనలో నిరూపణ అవుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని బీరకుప్పం గ్రామానికి వెళ్లేందుకు ఉన్న ప్రధానమార్గం కొట్టుకుపోవడంతో రాకపోకలు ఇబ్బందికరంగా మారింది. సమస్య తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం ఒక్కరోజులోనే యుద్ధప్రాతిపధికన మార్గం సుగమమైంది. గ్రామానికి వెనువెంటనే దారి ఏర్పాటుచేసిచ్చిన మంత్రికి గ్రామస్థులు కతజ్ఞతలు తెలిపారు.

సబ్సిడీ ఉలవలు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఇస్తున్న సబ్సిడీ ఉలవలను సద్వినియోగం చేసుకోవాలని వైసిపి జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు పూల శంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాజు పల్లి గ్రామపంచాయతీ రైతు భరోసా కేంద్రంలో స్థానిక రైతులకు 310 బ్యాగుల ఉలవలను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ నర్మదా నగేష్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం పై దృష్టి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలవ్యాప్తంగా గ్రామాల్లో పంచాయతీ అధికారులు పర్యవేక్షించి పారిశుద్ధ్య నిర్మూలనకు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపిపి రెడ్డప్ప అధికారులు ఆదేశించారు. సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా మండల వైద్యాధికారులు, ఆశా వర్కర్లు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ సర్పంచులు, కార్యదర్శి గ్రామాల్లో దోమలు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.

పారిశ్రామిక వాడను ప్రారంభించండి

జడ్పిటిసి నితిన్ రాఘవరెడ్డి

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలో పారిశ్రామికవాడకు కావల్సిన భూములు, మౌలిక సదుపాయాలు ఎక్కువ ఉన్నాయని, గత ప్రభుత్వం రైతుల నుండి విమానాశ్రయానికి తీసుకున్న భూముల్లో పారిశ్రామిక వాడ ప్రారంభిస్తే స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధితో పాటు మండలం అభివృద్ధి చెందుతుందని సోమవారం చిత్తూరులో నిర్వహించిన జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో రామకుప్పం మండల జిల్లా పరిషత్ సభ్యుడు నితిన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు.

'ప్రజాభీష్టం మేరకే తిరుపతి జిల్లాలోకి పులిచెర్ల'

ప్రజాశక్తి- పులిచెర్ల: ప్రజాభీష్టం మేరకే పులిచెర్ల మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపే ప్రక్రియకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శ్రీకారం చుట్టారని జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరులో ఆదివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోకి పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలను కలుపుతుండటం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వలాభానికేనని కొన్నిపత్రికల్లో రాయడం సరైంది కాదన్నారు. జిల్లాల పునర్విభజనకు ముందు కూడా పులిచెర్ల మండలం తిరుపతి రెవెన్యూ డివిజన్‌లోనే ఉందనే సత్యాన్ని అందరూ గుర్తించాలన్నారు. గతంలో తిరుపతి రెవెన్యూ డివిజన్‌లో ఉన్న పులిచెర్ల మండలాన్ని చిత్తూరు నుంచి తిరుపతి రెవెన్యూ డివిజన్‌లోకి కలపాలని ప్రజలు మంత్రి పెద్దిరెడ్డి దష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తిరుపతి జిల్లాలో ప్రోటోకాల్ లేదనే ఉద్దేశంతోనే పులిచెర్ల మండలాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతున్నారనడం అపోహ మాత్రమేనన్నారు.

వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లంలో జనసేన, బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని కోరారు. కానీ జనసేన పార్టీ అంతిమ అధికారాన్ని ప్రజల చేతికి ఇవ్వాలనుకుంటోందని రెండు మండలాల ప్రజాప్రతినిధులు ఏకగ్రీవ తీర్మానం చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపి, ఉపముఖ్యమంత్రి మీద ఒత్తిడి తీసుకువచ్చి, వెదురుకుప్పం కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాలో కలిపే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి స్టేట్‌కౌన్సిల్ సభ్యులు హనుమంత్‌రెడ్డి, పురుషోత్తం, యతీశ్వర్ రెడ్డి, శేఖర్, రాఘవ, భాను చంద్ర రెడ్డి పాల్గొన్నారు.

జీతాల్వికుండా సన్మానాలా..

సన్మానాలు, సత్కారాలొద్దు: యుటిఎఫ్ పిలుపు



సమస్యలపై ఫ్యాప్టో పోరాటం (ఫైల్)

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సాధారణ బదిలీలు పూర్తై మూడు నెలలు గడస్తున్నా జీతాలు చెల్లించకుండా ఉపాధ్యాయ దినోత్సవం పేరుతో సన్మానాలు, సత్కారాలేంటని యుటిఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయ లోకాన్ని మానసికంగా ఇబ్బందులకు గురిచేసే విధానం సరైంది కాదంటున్నారు. ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని బహిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా న్యాయకత్వం ఉపాధ్యాయలోకానికి పిలుపునిచ్చింది. ఉపాధ్యాయ సాధారణ బదిలీలు జరిగి మూడు నెలలు గడిచినా ఇంత వరకూ జీతాలు మంజూరు చేయలేదని, ఇంత లోనే వందలాది మందికి అక్రమ బదిలీలు చేసిన నేపథ్యంలో నిరసనగా రేపు ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు హాజరు కాకూడదని యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు దూరంగా ఉండాలని చిత్తూరు జిల్లా యుటిఎఫ్ శాఖ నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర కార్యదర్శి టి. రఘుపతి రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. సోమశేఖర నాయుడు, జీవి రమణ పిలుపునిచ్చారు.

సన్మాన సత్కారాలొద్దు.. జీతాలిస్తే చాలు ...

జీతాలు చెల్లించడం చేతగాని ప్రభుత్వం ఏవోవో అర్థంలేని కుంటిసాకులు చూపుతూ మూడు నెలలుగా సాధారణ బదీల్లో ఇతర ప్రాంతాలకు వెళ్ళిన ఉపాధ్యాయులకు జీతాలు అందడం లేదు. ఫలితంగా అనేకమంది ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. బదిలీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు గత మూడు మాసాలుగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని, క్యాడర్ స్ట్రెంత్ అప్డేషన్ పేరుతో జీతాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందనానరు. నేటి పరిస్థితుల్లో క్యాడర్ స్ట్రెంత్‌ను అప్డేట్ చేయడం కోసం మూడు నెలలకు పైగా సమయం తీసుకోవడాన్ని ఉపాధ్యాయులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. మూడు మాసాలుగా జీతాలు లేక బ్యాంకు రుణాల కంతులు చెల్లించలేక డీఫాల్టర్స్‌గా మారుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బదిలీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు జీతాలివ్వాలని ఉపాధ్యాయ సంఘాలు ఏకతాటిపై పోరాటం చేస్తున్నాయని ఇన్ని సమస్యల నడుమ మంగళవారం గురుపూజోత్సవాన్ని ఉపాధ్యాయులు సంతోషంగా ఎలా జరుపుకుంటారని రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క ఉపాధ్యాయులను వేధిస్తూనే మరోపక్క సెప్టెంబర్ 5న ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేసి సన్మానించాలనుకోవడం ఉపాధ్యాయులను వంచించడమేనన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తన వైఖరిని విడనాడి ఉపాధ్యాయులకు తక్షణం జీతాలు చెల్లించాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

విలువలతో కూడిన విద్యకు కేరాఫ్...

హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పేద, మధ్యతరగతి విద్యార్థులకు తల్లిందద్రులకు భారం కాని ఫీజులతో ఉన్నత విలువలతో కూడిన విద్యకు కేరాఫ్‌గా నిలిచింది హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్. చిత్తూరు నగరం రామ్‌నగర్ కాలనీ, శ్రీకృష్ణదేవరాలయ వీధిలోని హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎల్‌కేజి నుండీ పదో తరగతి వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ ప్రతి ఏటా విద్యార్థులకు అభిరుచికి తగ్గట్టుగా వ్యవహరిస్తూ తరగతి గదుల్లో మార్పులు చేస్తూ నూతన పద్ధతుల్లో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పదో తరగతిపరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తోంది. క్రమశిక్షణకు మారుపేరుగా హార్వార్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్ నేతృత్వంలో విద్యార్థులు విద్యతో పాటు, సాంస్కృతిక కార్యాక్రమాలు, కరాటే, యోగా, ఇతర కార్యక్రమాల్లో రాణిస్తున్నారు. పాఠశాల విశాలమైన తరగతి గదులతో చక్కటి వాతావరణంలో ప్రశాంతంగా విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు అనుకూలంగా ఉంటుంది పాఠశాల ఆవరణం. ఉపాధ్యాయులు స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. ఈపాఠశాల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నా విద్యాను వ్యాపారంగా చూడకుండా తక్కువ ఫీజులతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందిస్తూ ఉన్నత ఆశయంతో భావిభారత పౌరులను సన్మార్గంలో నడిపించేలా విద్యాబోధన చేస్తూ ముందుకు సాగుతోంది. హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయ దినోత్సోవాన్ని పురస్కరించుకొని దిన దినాభివృద్ధి సాదిస్తూ ఎంతో మంది పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో విద్యాబోధన చేయాలని ఆశిద్దాం.

తెలుగు భాషా దినోత్సవంలో హార్వార్డ్ స్కూల్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ భాస్కర్

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మండల విద్యాశాఖ కార్యాలయం మరియు సిబ్బంది
నాయుడుపేట

కాలేయ మార్పిడికి

సిఎం సహాయనిధి

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి 5వ వార్డుకు చెందిన అబ్దుల్ బాషా కుమారుడు హనీఫా (45)కు కాలేయ మార్పిడికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.10లక్షల ఎల్‌ఓసీని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా సోమవారం అందజేశారు. 5వ వార్డుకు చెందిన హనీఫాకు ఇటీవల కాలేయ సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురయ్యాడు. తన కుమారుని పరిస్థితిని అబ్దుల్‌బాషా మంత్రి ఆర్కేరోజాకు విన్నవించుకొని ఆర్థికసాయం అందించాలని కోరాడు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కాలేయ మార్పిడి చికిత్స కోసం రూ.10లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. సోమవారం తన నివాస కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు.

చక్కటి క్రమ శిక్షణ ! S.M.R.వారి ఉత్తమ ఫలితాలు !!
సాయిజ్యోతి హైస్కూల్
4-9/4, పాత రేణిగుంట రోడ్డు, తిరుచానూరు. సెల్: 98499 44952
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
వృత్తినే దైవంగా భావించి నిరంతరం విద్యార్థినీ, విద్యార్థుల కోసం శ్రమిస్తూ, విద్యార్థులను బంగారు బాటపై నడిపిస్తూ నేడు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మా ప్రత్యేకతలు :
- L.C.D. ప్రొజెక్టర్ ద్వారా విద్యాబోధన.
- Spoken English కొరకు ప్రత్యేక తరగతులు..
- అందమైన చేతివ్రాత కొరకు Calligraphy నందు ప్రత్యేక శిక్షణ
- స్కూలు నందు పిల్లల ఆరోగ్యం కొరకు మినరల్ వాటర్ సరఫరా.
- Project Work, Field Trips ద్వారా విద్యార్థి అవగాహన శక్తిని పెంచుట.
- నిర్ణీత సమయంలో సిలబస్‌లను పూర్తి చేసి షెడ్యూలు ప్రకారం మొత్తం సిలబస్ రివిజన్.
- ప్రణాళికా బద్ధంగా 'పరీక్షల' నిర్వహణ
- సందేహాల నివృత్తికి ప్రత్యేక సమయం
- ఆధునిక స్వంత భవనంలోనే అన్ని తరగతుల నిర్వహణ.
కె. సుబ్రమణ్యం రెడ్డి, M.Com., డైరెక్టర్

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు,
స్నేహితులకు, శ్రేయోభిలాషులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
UTF
నాయుడుపేట, పెళ్ళకూరు, ఓజిలి, యు.టి.ఎఫ్.
ప్రాంతీయ మండల శాఖలు.
తిరుపతి జిల్లా.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు,
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

Since 2008
Kautilya
a feather in your cap
Coaching for
IBPS Banks, SSC - CGL / CHSL
CAT(MBA @ IIMs), MAT, GRE, IELTS
CLAT (Law), CRT(Aptitude Trng), ICET
TIRUPATI
Opp. Canara Bank,
Near M.R.Palli Circle.
Cell : 96 98 123456,
Ph: 0877 - 2222212.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయిని,
ఉపాధ్యాయులకు,
స్నేహితులకు,
శ్రేయోభిలాషులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు



S.BHASKAR
M.A., B.Ed., Correspondent
HARWARD SCHOOL Of ENGLISH
LKG to X Class (Reg by Govt. of AP)
RAMNAGAR COLONY, CHITTOOR. Cell: 83748 28986